# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 112 గుంటూరు, గురువారం 01- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు ముందస్తు పించన్లు పంపిణీ



**క్రోసూరు క్రైమ్ న్యూస్ పోతిగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండలం ఊటుకూరులో,గ్రామంలో ముందస్తు పెన్షన్ లను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు. ఒకటవ తేదీ నూతన సంవత్సరం కారణంగా ముందుగానే పెన్షన్ లను ఇవ్వాలని ఆదేశించిన కూటమి ప్రభుత్వం. అర్హులైన వృద్ధులు,వికలాంగులు,వితంతువులకు ముందుగానే పెన్షన్ లను పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్న ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ లు పేదలకు ఎంతగానో భరోసా కల్పిస్తుందన్న ఎమ్మెల్యే.

## దరువూరి నాగేశ్వరరావు ను సత్కరిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు....



పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని దరువూరి నాగేశ్వరరావు గారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఇటీవల పల్నాడు పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గా దరువూరి నాగేశ్వరరావు ను నియమించిన సందర్భంగా వీరిని చిరు సత్కారం గావించారు. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అన్నం బాల సుబ్రహ్మణ్యం కార్యదర్శి షేక్ జాకీర్ హుస్సేన్ మరియు పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నం బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పార్టీ శ్రేణులు కు నిరంతరం అందుబాటులో ఉంటు ఫోన్ ద్వారా సంప్రదించినా కూడా వెను వెంటనే స్పందించే గొప్ప నాయకులు దరువూరి నాగేశ్వరరావు అని అన్నారు.

## గత ప్రభుత్వంలో అభివృద్ధిలో పడకేసిన చీరాల: ఎమ్మెల్యే కొండయ్య



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** చల్లారెడ్డి పాలెం నందు బుధవారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా 2.70 కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సీసీ రోడ్లు కు స్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరిగెడుతుందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పడకేసిందని అన్నారు. ముఖ్యంగా రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే కొండయ్య తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చీరాల నియోజకవర్గం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని చెప్పారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా పెను మార్పులు చోటు చేసుకున్నాయని కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31 అర్ధరాత్రి రోడ్ల పై వేడుకలకు క్రోసూరు ఎస్సై రవి బాబు వేడుకలు కొన్ని ఆంక్షలు



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు** క్రోసూరు మండల కేంద్రంలో నూతన సంవత్సరం 31న అర్ధరాత్రి రోడ్లపై వేడుకలు ప్రజల భద్రత దృష్ట్యా కొత్త సంవత్సరం వేడుకల నేపథ్యంలో క్రోసూరులో పోలీసువారి ఆంక్షలు వ్యతిరేకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పర్యవేక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు

## గిరిజన మహిళలకు ఉప ముఖ్యమంత్రి పవన్ నూతన సంవత్సర కానుక




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుక ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో సికిల్ సెల్ ఎనేమియా బాధితుల కోసం అతి త్వరలో అరకులో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు కానుంది. దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం జరగనుంది. గతంలో కురిడీ మాటా మంతి కార్యక్రమంలో ఓ గిరిజన మహిళ తమ సమస్యను ఉపముఖ్యమంత్రికి వివరించారు. దీంతో వైద్య నిపుణుల సూచనలతో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు డిప్యూటీ సీఎం సన్నద్ధం చేశారు.అరకు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటు కానుంది. గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుకగా నిర్మించనున్న ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలు ఉండనున్నాయి. పవన్ కళ్యాణ్ చొరవతో దాతల సహకారంతో నిర్మించనున్న ఈ భవనం అరకు ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానం కానుంది.

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఎమ్మెల్యే ఏలూరి

- 2026లో కూటమి ప్రభుత్వం మరింత ప్రజాహిత కార్యక్రమాలు
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ె% 2026లో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మేలు చేశాయని పేర్కొన్న ఎమ్మెల్యే, రానున్న రోజుల్లో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పర్చూరు నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, విద్యా%–%వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. అంతేకాకుండా, నూతన సంవత్సరం ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, సంతోషం నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**ఇంకొల్లు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా.. పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమం ఇంకొల్లు పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ.నాలుగు లక్షలతో దాతలు నిర్మించిన నూతన వేదికను కలెక్టర్ వినోద్ కుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. పేదలు, నిరుపేదలను సంరక్షించడానికే పింఛన్ పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు విస్మరించరాదని సూచించారు. పింఛన్ పంపిణీ సమయంలోనైనా తల్లిదండ్రులను పరామర్శించాలన్నారు. నూతన సంవత్సరంలో జిల్లాలలో మార్పులు వచ్చాయన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలకు చేరడం, అద్దంకి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం శు భపరిణామం అన్నారు. బ్లాక్ బార్లీ పొగాకును ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేసిందన్నారు. మిగిలిపోయిన మరికొంత పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. గడిచిన నష్టాలను చూసిన రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నకు మంచి గిట్టుబాటు ధరలు ఉన్నాయన్నారు. పత్తి రైతుల సమస్యను పరిష్కరించి గుంటూరులోని పత్తి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదని, ప్రభుత్వం ప్రకటించిన తదుపరి సాగు చేసుకోవాలన్నారు. ఆర్ ఎస్ కేలు, రైతు సహకార సంఘాల వద్ద యూరియా అందుబాటులో ఉ ందన్నారు. ఏ మండలంలో రైతులకు భూములు ఉంటే ఆ మండలాల్లోనే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. మార్టూరు మండలంలో ఎం.ఎస్.ఎమ్.ఈ. పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకొల్లు మండలంలో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రతి నెలలో ఉ ద్యోగ మేళా నిర్వహిస్తున్నామని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థంగా అమలు చేస్తున్నారని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు



చెప్పారు. కూటమి పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. జనవరి ఒకటో తేదీన ప్రజలంతా వేడుకల్లో ఉంటారనే ఉద్దేశంతో ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఆటోనగర్, ఫెసిలిటేట్ సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఏటా ఎత్తిపోతల పథకం కింద తాగునీటి అవసరాల కొరకు పంచాయితీ నుంచి రూ.ఎనిమిది లక్షల నిధులను ఖర్చు చేస్తున్నారని వివరించారు. శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, పర్చూరు ఇంకొల్లు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. బ్లాక్ బర్లీ పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, ఇలాంటి పరిస్థితి మరోసారి రాకుండా చూడాలన్నారు. ఈ విషయాన్ని గుర్తించి రైతులు వాణిజ్య పంటలు వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, మండల ప్రత్యేక అధికారి శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిసిన పెద్దకూరపాడు బీసీ సెల్ అధ్యక్షులు గుంజే



**(బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్)( నాయక్)** మండలంలోని చం ద్రా రాజుపాలెం గ్రామానికి చెందిన పెదకూరపాడు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజే గంగారావు ఆదివారం మార్కెట్ యార్డ్ చైర్మన్ అప్పారావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ నూతనంగా ఆసియా ఖండం లోని అతి పెద్ద మార్కెట్ యార్డ చైర్మన్ బాధితుల చేపట్టిన అప్పారావు శుభాకాంక్షలు తెలిపారు రైతులకు మిర్చి సరసమైన ధరలకు అందించి ప్రజల మందనలు పొందాలని ఆయన కొనియాడారు రైతులకు మేలు జరిగి విధంగా ప్రభుత్వానికి మంచి పేరు సంపాదించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు అద్దంకి నియోజకవర్గ బీసీవై పార్టీ సమన్వయకర్త మీసాల సామ్రాజ్యం తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ సంవత్సరం రైతులు సాగు చేసిన పంటలు బాగా పండాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు సామ్రాజ్యం తెలిపారు.

# ఆకట్టుకున్న శ్రీ సరస్వతి హై స్కూల్ ఓపెన్ హౌస్ ప్రోగ్రాం.!!






**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి హై స్కూల్ నందు విద్యార్థుల యొక్క సృజనాత్మకతను పెంపొందించే విధంగా ఓపెన్ హౌస్ ఎక్స్పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి ప్రసాద్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంగ్లీషు,గణితం, సైన్స్ సబ్జెక్టులలో వివిధ అంశాలపై ప్రాజెక్టులను తయారుచేసి వాటిని వివరించిన తీరు చూపరులను ఆకట్టుకుంది. విద్యార్థి పుస్తకాలలోని పాఠాలు వినడంతోపాటు వాటిపై ప్రయోగాలు చేపట్టడం ద్వారా సబ్జెక్టుపై పట్టు సాధించడం జరుగుతుందని, అందుచేతనే తమ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను చేపడుతుంటామని మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వినయ్,విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శృతి మించితే కఠిన చర్యలు తప్పవు

పెద్దవడుగూరు సిఐ రామసుబ్బయ్య.



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 31 రిపోర్టర్ సి.రాము :** ఆంగ్ల నూతన సంవత్సరం 2026 వేడుకల్లో శృతి మించితే కఠిన చర్యలు తప్పవని పెద్దవడుగూరు సిఐ. రా మ సు బ్బ య్య హెచ్చరించారు. జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు న్యూ ఇయర్ వేడుకలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. డ్రంకన్ డ్రైవ్పై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామన్నారు. డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఆకతాయిలు ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తే తగిన చర్యలుంటాయన్నారు. న్యూఇయర్ వేడుకలు ఎ నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ముఖ్యంగా పిల్లలు, పెద్దలు అందరూ తమ ఇళ్లలోనే ఉత్సవ వాతా వరణం లో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ జారీ చేసిన సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎ మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలన్నారు. రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించ రాదన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. టపాసులు, డీజేలు నిషేధమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసి

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న జంగాల



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు



తెదేపా ఎస్సీ నాయకులు తాళ్లూరు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జంగాల వరప్రసాద్ ఈ సందర్భంగా అధికారులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్లు పంపిణీ చేసిన బాలకృష్ణ!



వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ వేటపాలెం లో బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దోగిపర్తి బాలకృష్ణ పాల్గొని లబ్ధిదారులకు 4వేల రూపాయల పెన్షన్ నగదును అందజేశారు. అనంతరం బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాలతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ దారులు సంతోషంగా ఉన్నారని బాలకృష్ణ చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి పెన్షన్ ను పెంచి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కొండయ్య సారధ్యంలో కొత్త పెన్షన్లు కూడా మంజూరు అయ్యాయని దీంతో వారందరూ సంతోషంగా ఉన్నట్లు బాలకృష్ణ తెలియజేశారు.

# ఎమ్మార్వో కార్యాలయాన్ని పరిశీలించిన ప్రకాశం కలెక్టర్ రాజబాబు



అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ అద్దంకి ప్రకాశం జిల్లాలోకి కలిసిన నేపథ్యంలో బుధవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబు ఎమ్మార్వో కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యాలయంలో పాలన జరుగుతున్న తీరును ఆయన ఎమ్మార్వో శ్రీ చరణ్ ను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పోలీస్ స్టేషన్ పాలన కలెక్టర్ సీఐ సుబ్బరాజును అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఆర్డీవో కార్యాలయం ప్రారంభం అయినందున పాలనకు తీసుకోవలసిన చర్యల గురించి ఆయన ఆర్డీవో లక్ష్మీ ప్రసన్నకు సూచనలు చేశారు. రేపటి నుంచి అన్ని కార్యక్రమాలు ప్రకాశం జిల్లా పరిధిలో కలెక్టర్ కార్యాలయం జరుగుతాయని రాజబాబు తెలియచేశారు.

# ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొన్న కొమ్మాలపాటి





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి టౌన్ లో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వద్దినేని శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొన్నారు మాజీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆయన వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంబడిపూడిలో ప్రజల వద్దకు ప్రవీణ్






క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు100 గ్రామాలు పర్యటన కార్యక్రమాన్ని అచ్చంపేట మండలం అంబడిపూడిలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజల సమస్యల పై స్వయంగా అర్జీలను స్వీకరించి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే.ప్రజలు కూటమి ప్రభుత్వ పాలన పై సంతృప్తితో ఉన్నారన్న ఎమ్మెల్యే. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఎండిఓ , మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం , గంధం కోటేశ్వరరావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎడ్ల పందాలు పోటీల్లో పాల్గొన్న కొమ్మాలపాటి





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరివింద్ బాబు ఆహ్వానం మేరకు నరసరావుపేట పట్టణంలో డాక్టర్ కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న జాతీయ ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని, పోటీలను ప్రారంభించిన కొమ్మాలపాటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# జాతీయ ఉపాధి హామీ పథకానికి బీజేపీ తూట్లు పొడుస్తుంది

క్రైమ్ కౌంటర్ న్యూస్, డిసెంబర్ 31 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషితో, కాంగ్రెస్ హయాంలో ఈ చట్టానికి బీజం పడిందని, దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ పథకాన్ని ప్రధాని మోదీ నిర్వీర్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు.గత 20 ఏళ్లలో ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్లు నిధులు వచ్చాయని, పేదలకు అండగా నిలిచిన ఈ పథకానికి మోదీ ప్రభుత్వం 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం తూట్లు పొడుస్తోందని షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ తెచ్చిన చట్టానికి, బీజేపీ తెచ్చిన కొత్త చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు. కొత్త చట్టం ప్రకారం ఉపాధిని హక్కుగా కాకుండా, కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా మార్చారని ఆమె మండిపడ్డారు. గ్రామసభలకు ఉండాల్సిన నిర?యాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టారని, 100 రోజుల పని దినాలను కుదించి, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు, అచ్చంపేట న్యూస్ : క్రోసూరు మండలం ఊటుకూరులో, అచ్చంపేట మండలం కస్తాల గ్రామంలో ముందస్తు పెన్షన్ లను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. ఒకటవ తేదీ నూతన సంవత్సరం కారణంగా ముందుగానే పెన్షన్ లను ఇవ్వాలని ఆదేశించిన కూటమి ప్రభుత్వం. అర్హులైన వృద్ధులు,వికలాంగులు,వితంతువులకు ముందుగానే పెన్షన్ లను పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్న ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ లు పేదలకు ఎంతగానో భరోసా కల్పిస్తుందన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, లాయర్ అనిల్, పిలక సుభాని, గాలు, తదితరులు పాల్గొన్నారు

# వేగుంట రాణి ఆధ్వర్యంలో బెంచీలు ఏర్పాటు పాల్గొన్న ఎమ్మెల్యే





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : క్రోసూరు మండలం ఊటుకూరులో మహిళా నాయకురాలు వేగుంట రాణి నూతనంగా ఏర్పాటు చేసిన బెంచిలను ప్రారంభించారు ఎమ్మెల్యే ప్రవీణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు కూర్చోవడానికి రాణి గారు బెంచీలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అన్నారు అనంతరం అచ్చంపేట మండలం కష్టాలలో గోకులం షెడ్డు ను ప్రారంభించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమాలలో రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి , కోసూరు మండల నాయకులు నలజాల కోటేశ్వరరావు, శాఖమూరి శ్రీనివాసరావు, అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, పిలక సుభాని, తదితరులు పాల్గొన్నారు

## సినిమా



## సౌందర్య భర్త ఇప్పుడేం చేస్తున్నారంటే.. ఒక్క మాటలో చెప్పేసిన సీనియర్ హీరో..

తెలుగులో ఒకప్పుడు హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు సురేష్. దివంగత హీరోయిన్ సౌందర్యతో కలిసి పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. చాలాకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఆయన.. ఓ ఇంటర్వ్యూలో సౌందర్య గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సౌందర్యను అద్భుతమైన వ్యక్తి అని అన్నారు. ఆమె మొదటి సినిమా "అమ్మోరు" నుండి చివరి సినిమా "దేవీపుత్రుడు" వరకు ఆమె ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని గుర్తుచేసుకున్నారు. సాధారణంగా పరిస్థితులు, పారితోషికం మారినప్పుడు, స్థాయి పెరిగినప్పుడు వ్యక్తుల ప్రవర్తన మారుతుందని, కానీ సౌందర్య విషయంలో ఇది జరగలేదని ఆయన అన్నారు.ఆమె ఎప్పుడూ ఒక ఆప్తుడిని, బంధువును పలకరించినట్టే అందరినీ గౌరవంగా పలకరించేదని సురేష్ గుర్తు చేసుకున్నారు. ఆఫ్-స్క్రీన్‌లో ఆమెకున్న అద్భుతమైన చిరునవ్వు, చురుకైన కళ్ళు (డ్యాన్సింగ్ ఐస్) ఆమె వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాని అన్నారు. జీవితం పట్ల ఆమెకున్న ప్రేమ ఆమె నటనలో కూడా స్పష్టంగా కనిపించేదని, సహజంగా, సజీవంగా ఉండేదని సురేష్ వివరించారు. సౌందర్య అకాల మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని, అది తన జీవితంలో రెండుసార్లు మాత్రమే కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలలో ఒకటని సురేష్ చెప్పుకొచ్చారు.

సౌందర్య సినీ ప్రయాణం "అమ్మోరు" సినిమాతో ప్రారంభమైంది. ఆమెను శ్యాంప్రసాద్ రెడ్డి బెంగళూరు నుండి ఎంపిక చేశారు. అప్పటికి ఆమె చాలా చిన్న వయస్సుదని, 16 లేదా 17 ఏళ్లు ఉంటాయని సురేష్ గుర్తుచేసుకున్నారు. "అమ్మోరు" షూటింగ్ సమయంలో సౌందర్య డైలాగులు నేర్చుకుని, ప్రతి షాట్‌కు ముందు సురేష్‌ను "సార్ సురేష్ గారు కరెక్టేనా? మీరు సీనియర్ కదా" అంటూ సంప్రదించేవారని సురేష్ తెలిపారు. "అమ్మోరు" ఆమె మొదటి సినిమా అయినప్పటికీ, ఆ సినిమా పూర్తై, తిరిగి కొంత భాగం తీసి, రెండోసారి విడుదలయ్యే నాటికి ఆమె స్టార్ హీరోయిన్‌గా మారిపోయిందని సురేష్ వెల్లడించారు.

ఆ తర్వాత సౌందర్యతో తాను హీరోగా, "దొంగాట" సినిమాలో విలన్‌గా, వెంకటేష్‌తో కలిసి కోడి రామకృష్ణ దర్శకత్వంలో "దేవీపుత్రుడు" సినిమాలో కూడా నటించినట్లు సురేష్ వివరించారు. "అమ్మోరు" సినిమా సమయంలో ఆమె ప్రవర్తన ఎలా ఉందో, "దేవీపుత్రుడు" లాంటి చివరి సినిమాల వరకు కూడా ఆమెలో ఏమాత్రం మార్పు రాలేదని సురేష్ ప్రశంసించారు. కొంతమంది నటులు తమ స్థాయి, పారితోషికం పెరిగే కొద్దీ ప్రవర్తనలో మార్పులు వస్తాయని, కానీ సౌందర్య విషయంలో ఇది జరగలేదని అన్నారు. తన జీవితంలో రెండుసార్లు మాత్రమే కన్నీళ్లు పెట్టుకున్నానని, తన తాత, పెద్దమ్మ, అత్త, తండ్రి మరణించినప్పుడు కూడా తాను అంతగా బాధపడలేదని చెప్పారు. కానీ శ్రీహరి, సౌందర్య మరణాలు మాత్రం తనను చాలా బాధించాయని, అన్యాయంగా ఇంత తొందరగా వారిని తీసుకెళ్లిపోవడం దారుణమని ఆయన అన్నారు. సౌందర్య భర్త రఘు ఇప్పటికీ తనతో మాట్లాడుతుంటారని అన్నారు. ఆయనకు ఇప్పుడు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారని.. సౌందర్యే మళ్లీ పుట్టిందని తాను చెప్పానని గుర్తుచేసుకున్నారు.





## ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల ఇన్ని ప్రయోజనాలా..

ఉసిరి మన ఆరోగ్యానికి అనేక రకాలుగా ఉపయోగపడుతుందని అందిరికీ తెలుసు. పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ దాని ప్రయోజనాలు ఖరీదైన సూపర్‌ఫుడ్స్ కంటే ఏమాత్రం తక్కువ కాదు. అందుకే ఆయుర్వేదంలో దీనిని సూపర్ ఫుడ్‌గా పరిగణిస్తారు. ముఖ్యంగా శీతాకాలంలో వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు వాటి ప్రయోనాలను మరింత ఎక్కువగా పొందవచ్చు. ఉదాహరణకు ఉదయం ఖాళీ కడుపుతో ఉసిరి తినడం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా జీవక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది, శరీరం మరింత చురుగ్గా ఉండేలా చేస్తుంది. ఈ రోజు, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇప్పుడు తెలుసుకుందాం.

ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి మన శరీరం వ్యాధుల భారీన పడకుండా రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. వాతావరణం మారినప్పుడు సులభంగా అనారోగ్యానికి గురయ్యే లేదా జలుబు, ఫ్లూ బారిన పడే వారికి, ఆమ్లా ఒక దివ్యౌషధం.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: మీరు గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకంతో బాధపడుతుంటే, ఉసిరి మీకు చక్కటి ఎంపిక అని చెప్పవచ్చు. ఎందుకంటే ఇది కడుపు ఆరోగ్యాన్ని మెరుపర్చడంలో సమర్ధవంతంగా పనిచేస్తుంది. మీకు ఆ సమస్యల నుంచి వెంటనే ఉపశమనం కలిగిస్తుంది. అలాగే ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. మంచి జీర్ణక్రియ శరీరాన్ని లోపలి నుండి బలపరుస్తుంది.

వాపు, నొప్పిని తగ్గిస్తుంది: ఉసిరి శోథ నిరోధక లక్షణాలు వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. అదనంగా, దాని యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని బలహీనపరిచే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి.

జుట్టు పెరుగుదల: ఉసిరి చర్మం, జుట్టుకు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిలోని విటమిన్ సి కంటెంట్ కొల్లాజెన్‌ను పెంచడానికి, ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది జుట్టు మూలాలను బలోపేతం చేస్తుంది, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

రక్తంలో చక్కెరను నియంత్రించడం: ఉసిరిలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్న రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

ఉసిరి ఎవరు తినకూడదు?

ఉసిరి వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొంతమంది దీనిని తినకూడదు. అధిక ఆమ్లత్వం, తక్కువ రక్తపోటు, తక్కువ రక్తంలో చక్కెర లేదా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు అస్సలు ఉసిరి జోలికి వెళ్లకూడదు. అలాగే, చాలా పొడి చర్మం లేదా జుట్టు ఉన్నవారు లేదా డీహైడ్రేషన్‌తో బాధపడేవారు ఉసిరితో జాగ్రత్తగా ఉండాలి.



## శీతాకాలంలో పెరుగు లేదా రైతా..

మన శరీరానికి పెరుగు, రైతా అనే ఈ రెండు ఆహార పదార్థాలు కూడా మంచివే. అయితే, కాలాన్ని బట్టి రెండింటి ప్రాధాన్యత తగ్గవచ్చు లేదా పెరగవచ్చు. ఈ రెండు కూడా శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇప్పుడున్న శీతాకాలంలో ఈ రెండింటిలో ఏది తీసుకుంటే శరీరానికి మంచిదనే విషయం తెలుసుకుందాం.

శరీరంపై పెరుగు ప్రభావం

మనం తీసుకునే సాదా పెరుగులో ప్రోబయాటిక్స్ ఉంటాయి. ఇవి ప్రేగుల్లోని మంచి బ్యాక్టీరియాను బలోపేతం చేస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరిచి.. మలబద్దకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రోగనిరోధకను మెరుగుపరుస్తుంది. అయితే, శీతాకాలంలో వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టి కొంతమందికి పెరుగు తినడం మంచిది కాకపోవచ్చు. ముఖ్యంగా జలుబు, గొంతునొప్పి లేదా సైనస్ సమస్యలు ఉన్నవారు పెరుగు తీసుకోవడం హానికరమనే చెప్పాలి. లేదంటే తీసుకునే పరిమాణాన్ని తగ్గించుకోవాలి.

రైతా ప్రభావం రైతా అనేది శీతాకాలంలో సమతుల్య పెరుగు అని భావిస్తుంటారు. జీలకర్ర, నల్ల మిరియాలు, అల్లం, కొత్తిమీర లేదా కూరగాయలను పెరుగులో కలిపినప్పుడు దాని శీతలీకరణ ప్రభావం సమతుల్యం చెందుతుంది. జీలకర్ర, నల్ల మిరియాలు వంటి సుగంధ ద్రవ్యాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గ్యాస్‌ను తగ్గిస్తుంది. బరువును నియంత్రిస్తుంది. అందకే శీతాకాలంలో సాధారణ పెరుగు కంటే రైతా తీసుకోవడం ఉత్తమమని చెబుతుంటారు.

రైతానే బెటర్ శీతాకాలంలో తరచుగా జలుబు, దగ్గు బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి.. పెరుగుకు బదులుగా రైతాను తీసుకుంటే మన శరీరానికి మంచిది. జీర్ణ సమస్యలు ఉన్నవారు సులభంగా జీర్ణమయ్యే రైతాను తీసుకోవడం మేలు. ఇక, కూరగాయలతో చేసే రైతా రుచిని పెంచడంతోపాటు శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో తోడ్పడుతుంది. మధ్యాహ్నం భోజనంలో పెరుగు లేదా రైతా తీసుకోవచ్చు. రాత్రి భోజనంలో మాత్రం ఈ రెండింటినీ తీసుకోకపోవడమే మంచిది. వీటితో జీర్ణక్రియ మందగిస్తుంది. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుంటే శీతాకాలంలో పెరుగు కంటే రైతా తీసుకోవడమే మంచిదని చెప్పవచ్చు.

## అరుదైన రికార్డుకి చేరువలో విరాట్ కోహ్లీ

భారత క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్షణం ఇప్పుడు దగ్గర్లోనే ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 28 వేల పరుగుల మైలురాయిని చేరుకోవడానికి కింగ్ విరాట్ కోహ్లీకి ఇప్పుడు కేవలం 25 పరుగులే మిగిలి ఉన్నాయి. ఈ ఘనతను అతడు న్యూజిలాండ్‌తో జరగబోయే మూడు వన్డేల సిరీస్‌లో సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.టీ20, టెస్ట్ ఫార్మాట్లకు ఇప్పటికే వీడ్కోలు పలికిన కోహ్లీ ప్రస్తుతం వన్డే క్రికెట్‌పైనే పూర్తి దృష్టి పెట్టాడు. జనవరి 11న న్యూజిలాండ్‌తో జరిగే తొలి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ మళ్లీ మైదానంలోకి దిగనుండటం విశేషం. ఈ మ్యాచ్‌లోనే చరిత్ర తిరగరాయబడే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం కోహ్లీ 623 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌ల్లో 27,975 పరుగులు సాధించాడు. మరో 25 పరుగులు చేస్తే, 28,000 పరుగుల క్లబ్‌లోకి అడుగుపెట్టే మూడో బ్యాట్స్‌మన్‌గా నిలుస్తాడు. ఈ జాబితాలో ఇప్పటి వరకు సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర మాత్రమే ఉన్నారు. అంతేకాదు, సచిన్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధిస్తే, కోహ్లీ మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నట్టే.




## షాకింగ్..2026లో రిటైర్మెంట్ ప్రకటించనున్న ఐదుగురు ప్లేయర్లు.

క్రికెట్ ప్రపంచం మరో కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతోంది. 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ వంటి భారీ టోర్నీలు అభిమానులను అలరించాయి. ఇప్పటికే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు గుడ్ బై చెప్పగా, స్టీవ్ స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే అసలైన షాక్ 2026లో ఉండబోతోంది. ఫామ్ లేమి కారణం కావచ్చు లేదా వయస్సు రీత్యా కావచ్చు.. ఐదుగురు స్టార్ క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం కనిపిస్తోంది. ఆ లిస్టులో ఉన్న పేర్లు వింటే మీరు షాక్ అవ్వాల్సిందే!

సూర్యకుమార్ యాదవ్ : టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేరు ఈ లిస్టులో ఉండటం అందరినీ ఆశ్చర్యపరిచే విషయమే. 2026 టీ20 వరల్డ్ కప్‌లో ఆయనే టీమిండియాను నడిపించబోతున్నారు. అయితే, గత 25 మ్యాచుల్లో సూర్య కేవలం 244 పరుగులు మాత్రమే చేయగలిగారు. 2024 బంగ్లాదేశ్ సిరీస్ తర్వాత ఆయన బ్యాట్ నుంచి ఒక్క హాఫ్ సెంచరీ కూడా రాలేదు. ఈ ఫామ్ లేమి ఇలాగే కొనసాగితే, వరల్డ్ కప్ తర్వాత సూర్య తన కెరీర్ పై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గ్లెన్ మాక్స్‌వెల్ : ఆస్ట్రేలియా విధ్వంసక బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇప్పటికే వన్డేలకు వీడ్కోలు పలికారు. 37 ఏళ్ల వయస్సున్న మాక్స్‌వెల్ 2017 తర్వాత టెస్టులు ఆడలేదు. ప్రస్తుతం కేవలం టీ20ల్లోనే కొనసాగుతున్నారు. 2026 టీ20 వరల్డ్ కప్ ఆయనకు చివరి మెగా టోర్నీ అయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత 2028 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా యువ జట్టును సిద్ధం చేయాలనుకుంటే, మాక్స్‌వెల్ తప్పుకోవాల్సిందే.

డేవిడ్ మిల్లర్ : దక్షిణాఫ్రికా కిల్లర్ మిల్లర్ 2010 నుంచి జట్టుకు వెన్నెముకగా నిలుస్తున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో తృటిలో కప్పును చేజార్చుకున్న మిల్లర్, ఆ బాధను మర్చిపోలేకపోతున్నారు. 2026లో మరోసారి తన దేశం కోసం వరల్డ్ కప్ గెలవాలనే పట్టుదలతో ఉన్నారు. ఆ టోర్నీ తర్వాత మిల్లర్ అంతర్జాతీయ క్రికెట్ నుండి నిష్క్రమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

మహ్మద్ నబీ : ఆఫ్ఘనిస్తాన్ వెటరన్ ప్లేయర్ మహ్మద్ నబీ ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీనే తన చివరి వన్డే టోర్నీ అని ప్రకటించారు. ఆ తర్వాత మరో ఏడాది పాటు టీ20లు ఆడతానని చెప్పారు. ఆ లెక్క ప్రకారం చూస్తే 2026 టీ20 వరల్డ్ కప్ వేదికగా నబీ తన సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకడం ఖాయంగా కనిపిస్తోంది. అజింక్య రహానే : భారత వెటరన్ బ్యాటర్ అజింక్య రహానే 2023 జూలై తర్వాత టీమిండియా జెర్సీ ధరించలేదు. వైట్ బాల్ క్రికెట్‌లో ఆయనకు చోటు దక్కడం అసాధ్యంగా మారింది. అటు టెస్టుల్లో కూడా యువకులకు ప్రాధాన్యం ఇస్తుండటంతో రహానేకు దారులు మూసుకుపోయాయి. దేశవాళీ క్రికెట్‌లో ఆడుతున్నప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్‌కు అధికారికంగా 2026లో వీడ్కోలు పలికే అవకాశం ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com